# డబ్బు సంపాదించటం ఒక కళ



# డబ్బు సంపాదించడం ఓ కళ

రచయిత

**శైలి**

వెల : **50/-**

# డబ్బు సంపాదన లో దశలు :

విత్తు నాటగానే చెట్టురాదనేది ఎంత నిజమో అలాగే సంపద కావాలి అనగానే రాదు అనడమూ అంతే నిజం. సంపాదనలో కూడా కొన్ని దశలు వుంటాయి.

# ప్రారంభదశ, మధ్యదశ అంతిమదశ.

ప్రారంభదశలో మిమ్మల్ని మీరు పోషించుకునేందుకు, మీ కాళ్లపై మీరు నిలబడేందుకు కృషిచేయాలి. మధ్యదశలో మీవాళ్ళనీ, మీ కుటుంబాన్ని పోషించడానికి కష్టపడాలి.

అలాగే ఇక చివరి అంతిమదశలో సమాజంకోసం, దేశంలోని బడుగు బలహీనులకోసం సంపాదించాలి. అంటే ఆ చివరి దశకు చేరాలంటే ముందు విత్తనం బాగానాటాలి. దానికి తగిన ప్రణాళిక వేయాలి. విత్తనం మొక్కగా మారేందుకు కావాల్సిన అన్ని చర్యలు చేపట్టాలి.

అంటే కోరిక అనే విత్తనాన్ని సాధ్యం అనే మొక్కగా మార్చడానికి ఎంతో కృషి పట్టుదల అవసరమని అర్థం. అప్పుడే అది దశలవారిగా మొక్కై మహా వృక్షమవుతుంది.లేదా విత్తనంలానే కోరిక మెదడులో ఉండిపోయి నిర్వీర్యమవుతుంది.

ఆ ఆశ నిరాశగా మారుతుంది. అందుకని డబ్బు సంపాదించడానికి ప్రతీ దశలో ఆ దశారిత్యా కృషి శాతాన్ని పెంచుకుంటూ పోవాలి.

ధైర్యే సాహసే లక్ష్మీ. అంటే ధైర్యం చేసేవారిని లక్ష్మీదేవి వరిస్తుందని అర్థం. లక్ష్మి దేవి అంటే విజయ లక్ష్మి , ధనలక్ష్మి , ధాన్య లక్ష్మి ఇలా అన్ని లక్ష్మీలు వస్తాయి. వరిస్తాయి. ధైర్యం చెయ్యలేని వాని దగ్గర డబ్బు ఉండదు.

డబ్బు సంపాదించాలంటే ధైర్యం చేయాల్సిందే . ధైర్యంతో తెలివిని, ఆలోచనని జత చేస్తే ఇక ధనలక్ష్మి తప్పక వరిస్తుంది.

# మీరు వ్యాపారస్తులైతే

మీకు డబ్బు ఎలా సంపాదించాలో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదనుకంటా. అయినాసరే నాకు తెలిసిన వివరాలు చెప్తాను. మీరు చేస్తున్న వ్యాపారం ఏంటి? ఎంతకాలంగా ఆ వ్యాపారంలో ఉన్నారు ? దానిలో లాభాలు ఎక్కువగా ఉన్నాయా? నష్టాలున్నాయా? రెండూ సమానంగా ఉన్నాయా? వ్యాపారాన్ని మరింత అభివృద్ధి పరిచే అవకాశముందా? అని ముందు ఆలోచించుకోండి. ఒక వేళ మీ వ్యాపారం ఎన్నోయేళ్ళుగా చేస్తున్నా సరే ఎదుగూ, బొదుగూ లేకుండా అలాగే గొర్రెతోకలా సాగుతుంటే మీరు వెంటనే మరో వ్యాపార ప్రయత్నం ప్రారంభించండి. మీ వ్యాపార మిత్రులనూ, మీ పరిచయస్తులను కలుస్తూ వారి సలహాలు తీసుకుంటూ ప్రస్తుతం మార్కెట్ పోకడను గమనిస్తూ, జనాలకు ఏంకావాలో, ఎలా కావాలో తెలుసుకోవాలి. అలాగే మీరున్న ప్రాంతంలో ఏ వ్యాపారం బాగా నడుస్తుందో, ఏ వ్యాపారానికి తగిన డిమాండ్ ఉందో కూడా గమనించండి. మీరు ఆ వ్యాపారంలోకి అడుగుపెట్టే ముందు అందులో లాభనష్టాలను, సాధ్యాసాధ్యాలను ఆలోచించి ధైర్యంగా వ్యాపారాన్ని ప్రారంభించండి. కొత్త వ్యాపారాన్ని ప్రారంభించినా పాత వ్యాపారాన్ని వదలకండి. మీ బంధువులకో స్నేహితులకో మీకు ఎవరైనా నమ్మకస్తులుంటే వారికి ఇచ్చి వారితో నడిపించండి. దానివల్ల వారికి ఒక ఉపాధి వస్తుంది. మీకు కొంత లాభం వస్తుంది. చాలా మంది ఇక్కడే ఆలోచిస్తుంటారు.

నేను, ఒక్కడినే వున్నాను నా వల్ల రెండు వ్యాపారాలు నిర్వహించడం సాధ్యం కాదు. అందుకే ఉన్నంతలోనే బాగో, ఓగో ఇందులోనే వుండిపోతాను. అని తమ అభివృద్ధికి తామే అడ్డుగోడలు కట్టుకుంటారు. ఇలాంటి వాళ్ళు పైన చెప్పిన విధంగా చేయగలిగితే మీకు లాభం కలుగుతుంది. మీ ద్వారా మరొకరికి లాభం కూడా కలుగుతుంది.

# డబ్బు ఎలా సంపాదించాలి?

అదేంటి అది చెప్పాల్సింది మీరు కదా అని ఆలోచిస్తునారా ? సరే అది నేనే చెప్తాను వినండి. ప్రస్తుతం మీరు ఏం చేస్తున్నారు? ఉద్యోగమా వ్యాపారమా? లేక మీరు విద్యార్థా? లేక నిరుద్యోగా? మీరు ఏ విభాగంలో వారో ముందు మిమ్మల్ని మీరు ఆ విభాగంలోకి వేసుకొండి. ఆపై డబ్బు సంపాదించే మార్గాలను స్పష్టం చేస్తాం. డబ్బు ఎలా సంపాదించాలో మనకు చాణక్యుడు ఆనాడే తెలిపినాడు.

॥మత్స్యార్థీన జాలముపయు జ్యార్థం గృహ్లీయాత్॥

అంటే చేపలు పట్టే వాడిలా గాలంవేసి ధనం సంపాదించాలి అని అర్థం. అలాగే మనం డబ్బు సంపాదించాలనుకునే ఏ రంగంలోనైనా అడుగుపెడతాం కదా? అందుకు ఎంచుకోబోయే వృత్తిలో లాభం ఎంత? నష్టం ఎంత? అని మొదలెట్టక ముందే బాగా తెలుసుకోవాలనీ, తెలుసుకున్నాక మంచి లాభాల వృత్తిని ఎంచుకోవాలని చాణక్యుడు ఈ విధంగా అన్నాడు.

॥ వృత్తి మూలమర్థ లాభః॥

వృత్తికి మూలం ధనలాభం. ధనలాభం ఉంటేనే ఎవరైనా ఆ వృత్తిని స్వీకరిస్తారు. స్వీకరించాలి. అని అర్థం. అంతేకానీ ఏదో వాళ్ళు చేసారు, వీళ్ళు చేస్తున్నారూ, మనమూ చేద్దాము అని ఏ వృత్తిని మొదలెట్టకూడదు. అలాగే డబ్బు సంపాదించాలనుకునే వారికి చాణక్యుడు తన నీతి సూత్రాలలో ఆనాడే ఓ మంచి సూత్రాన్ని చెప్పాడు. ॥ **అమర వర్థజాత మర్జయేత్**॥ అని అంటే... ధనం సంపాదించేటపుడు నాకు మరణం లేదు అన్నట్లు సంపాదించాలిట.

# End of Preview.

# Rest of the book can be read @

http://kinige.com/book/Dabbu+Sampadinchadam+O+Kala

* * *